# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
## కుమ్రంభీం ఆసిఫాబాద్

సోమవారం 4 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 4, 2023

MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

పేజీలు PAGES : 8




ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని టీటీడీసీలో సంబురాలు జరుపుకుంటున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, నాయకులు












**పాయల్ శంకర్**

| | |
|---|---|
| నియోజకవర్గం | ఆదిలాబాద్ |
| వచ్చిన ఓట్లు | 66,468 |
| మెజార్టీ | 6147 |

**అనిల్ జాదవ్**

| | |
|---|---|
| నియోజకవర్గం | బోథ్ |
| వచ్చిన ఓట్లు | 76,297 |
| మెజార్టీ | 23,023 |

**కోవ లక్ష్మి**

| | |
|---|---|
| నియోజకవర్గం | ఆసిఫాబాద్ |
| వచ్చిన ఓట్లు | 83,052 |
| మెజార్టీ | 22,810 |

**ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

| | |
|---|---|
| నియోజకవర్గం | నిర్మల్ |
| వచ్చిన ఓట్లు | 1,06,313 |
| మెజార్టీ | 50,446 |

**గడ్డం వినోద్**

| | |
|---|---|
| నియోజకవర్గం | బెల్లంపల్లి |
| వచ్చిన ఓట్లు | 82,217 |
| మెజార్టీ | 36,878 |

**ప్రేంసాగర్‌రావు**

| | |
|---|---|
| నియోజకవర్గం | మంచిర్యాల |
| వచ్చిన ఓట్లు | 1,05,940 |
| మెజార్టీ | 66,111 |

మధ్య పేజీలో

**వెడ్మ బొజ్జు**

| | |
|---|---|
| నియోజకవర్గం | ఖానాపూర్ |
| వచ్చిన ఓట్లు | 58,855 |
| మెజార్టీ | 4,703 |

**పాల్వాయి హరీశ్‌బాబు**

| | |
|---|---|
| నియోజకవర్గం | సిర్పూర్ |
| వచ్చిన ఓట్లు | 63,702 |
| మెజార్టీ | 3088 |

**గడ్డం వివేక్ వెంకటస్వామి**

| | |
|---|---|
| నియోజకవర్గం | చెన్నూర్ |
| వచ్చిన ఓట్లు | 87,541 |
| మెజార్టీ | 37,515 |

**రామారావుపటేల్**

| | |
|---|---|
| నియోజకవర్గం | ముథోల్ |
| వచ్చిన ఓట్లు | 96,799 |
| మెజార్టీ | 23,419 |

# తేలిన ఫలితం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ విజయం



ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో విజయకేతనం చూపుతున్న కోవలక్ష్మి

- మరో మూడు చోట్ల టఫ్ ఫైట్ ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు
- నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్.. మరో నాలుగు చోట్ల బీజేపీ గెలుపు
- సిర్పూర్ కాగజ్‌నగర్‌లో బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఓటమి
- తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నవారు ఏడుగురు



ఆదిలాబాద్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ** ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా పది నియోజవర్గాలు ఉండగా.. బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్.. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్ కాగజ్‌నగర్‌లలో బీజేపీ.. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, ఖానాపూర్‌లలో కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు గెలుపొందారు. ఖానాపూర్, కాగజ్‌నగర్, ఆదిలాబాద్‌లలో బీఆర్ఎస్ అభ్యర్థులు స్వల్ప తేడాతో ఓడిపోయారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఘోర పరాజయాన్ని చవి చూశారు. మూడో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. కాగా.. పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, రామారావుపటేల్, ప్రేంసాగర్‌రావు, వివేక్ వెంకటస్వామి, పాల్వాయి హరీశ్‌బాబు కొత్తగా అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బ్యాండ్ మేళాల మధ్య నృత్యాలు చేశారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.

*- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రంభీం ఆసిఫాబాద్, డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ)*




ఆసిఫాబాద్ : ఓట్లు లెక్కిస్తున్న సిబ్బంది